WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్

ఆదివారం 27 అక్టోబర్ 2024

హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబద్-జనగాం

# టార్గెట్... పదవులు..

తెలంగాణ బీజేపీ నేతలకు టార్గెట్ ఫిక్స్ అయ్యిందా? మూడు ఎమ్మెల్సీ సీట్లు గెలవాల్సిందేనా? స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా అడుగులు వేయనున్నారా? వీటిలో సక్సెస్ అయ్యినవారికే పదవులా? ప్రస్తుతం అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.బాహుబలి మూవీలో కాలకేయుడ్ని అంతం చేసిన వారికే.. మహిష్మతి సింహాసనం అప్పగించాలన్నది యువరాజులకు టార్గెట్ ఫిక్స్ చేశారు శివగామి. ఇదే పరిస్థితి తెలంగాణ బీజేపీ నేతల వంతైంది. తెలంగాణలో ప్రభుత్వ వైఫల్యాలని ఎండగట్టి.. వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాషాయపార్టీ అడుగులు వేస్తోందట. అందుకే.. టీ-బీజేపీ నేతలు దూకుడు పెంచారనే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. స్థానిక సంస్థలు, ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని.. కాషాయ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తోందట. నేతల మధ్య ఉన్న విభేదాలు పక్కన పెట్టి.. పార్టీని బలోపేతం చేసేందుకు అధిష్టానం పావులు కదుపుతోందట. అందుకే.. బీజేపీ రాష్ట్ర సంస్థాగత ఇన్‌ఛార్జ్ సునీల్ బన్సల్ వేగంగా పావులు కదుపుతున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి. రేవంత్‌రెడ్డి సర్కారు అమలు చేస్తున్న రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల్లో ఏవైనా తప్పిదాలు ఉంటాయని కాషాయనేతలు వెతుకుతున్నట్లు సమాచారం. ఇప్పటివరకూ అన్నదాతల సమస్యలపై పోరాటాలు చేస్తూ వస్తున్న రాష్ట్ర బీజేపీ.. తాజాగా మూసీ, హైడ్రాపై ఫోకస్ పెట్టినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.ఇప్పటి వరకు ఆ పార్టీలో అధ్యక్ష, మిగతా విభాగాల పదవుల కోసం నేతల మధ్య విపరీతమైన పోటీ నెలకొంది. తెలంగాణ అధ్యక్ష రేసులో ఉండే నేతలకు ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికలు అగ్నిపరీక్షగా మారాయి.సార్వత్రిక ఎన్నికల తర్వాత తెలంగాణ బీజేపీ నేతలకు టార్గెట్ ఫిక్స్ చేసింది హైకమాండ్. త్వరలో జరగనున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించాలని, దీని లక్ష్యంగా ఇప్పటి నుంచే అడుగులు వేయాలని నేతలకు సంకేతాలు వెళ్లాయి.బీజేపీ పార్టీ ఆఫీసులో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యనేతలు, వివిధ - మిగతా2లో






## పోలీసు, పొలిటికల్ వర్గాల్లో సంచలనంగా

# మారిన అజ్ఞాత వ్యక్తి లేఖ

వరంగల్

వరంగల్‌లో ఓ బాలికపై సీఐ అత్యాచారానికి యత్నించిన ఘటన రాష్ట్రంలో పెనుదుమారాన్ని రేపింది. సీఐ తీరుపట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రక్షించాల్సిన పోలీసులే ఇలా కాటేస్తుంటే ఎలా అంటూ ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఓ వైపు సీఐ ఘటన పోలీసులకు కలంకాన్ని అంటగట్టగా.. తాజాగా ఖాకీలను ఉద్దేశిస్తూ ఓ అజ్ఞాత వక్తి రాసిన లేఖ పోలీసు వర్గాలతో పాటు పొలిటికల్ వర్గాల్లోనూ తీవ్ర గుబులును రేపుతోంది. వరంగల్‌లో సీఐ రవికుమార్‌పై ఫోక్సో కేసు నేపథ్యాన్ని ఉటంకిస్తూ రాసిన లేఖ ప్రస్తుతం వైరల్‌గా మారింది. లేఖలో పోలీసులకు సంబంధించి అనేక ముఖ్య విషయాలు బయటపెట్టాడు సదరు వ్యక్తి. 2004 బ్యాచ్‌కు - మిగతా2లో

# టార్గెట్... పదవులు..

-మొదటిపేజీ తరువాయి

మోర్చాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నేతలు హాజరయ్యారు.ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ దృష్టి సారించింది. సభ్యత్వం నమోదు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఆందోళన చేయాలని భావించింది. ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు, ఆందోళన కార్యక్రమాలపై కమిటీ నేతలతో చర్చించారు.రెండు లేదా మూడు రోజుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటిస్తామని వెల్లడించారు సునీల్ బన్సల్. ఎమ్మెల్సీ ఎన్నికల కమిటీలో ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, ప్రదీప్ కుమార్, కాసం వెంకటేశ్వర్లు ఉన్నారు.ఇదే సమయంలో అటు స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ చేసింది. అనుసరించాల్సిన వ్యూహం సంబంధిత కమిటీలతో సమావేశమయ్యారు కిషన్ రెడ్డి, సునీల్ బన్సల్. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్ లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు.ఎంపీలు ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంటక రమణరెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, బూర నర్సయ్యగౌడ్, ఆరూరి రమేష్, వినోద్ రావు, బంగారు శృతి ఈ కమిటీలో కీలక నేతలు.ఈ రెండు ఎన్నికల్లో పార్టీని సక్సెస్‌గా నడిపిన నేతలకు పదవులు ఇవ్వడం ఖాయమనే చర్చ కమలనాథుల్లో జరుగుతోంది. పార్టీని బలోపేతం చేయడమేకాదు, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు ఎవరనేది కూడా తేలిపోనుంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత తెలంగాణ కాషాయ దళంలో కొంత స్తబ్ధత కనిపించింది. సభ్యత్వ నమోదుపై పార్టీ దృష్టి పెట్టడంతో.. మిగతా కార్యక్రమాలపై పెద్దగా ఫోకస్ చేయలేకపోయారట. నేతల మధ్య సమన్వయ లోపంతో క్యాడర్‌లో గందరగోళ పరిస్థితులు నెలకున్నాయనే వార్తలు వినిపించాయి. ఈ నేపథ్యంలో జాతీయ అధినాయకత్వం.. తెలంగాణ బీజేపీలో నెలకొన్న అయోమయ పరిస్థితులకు ఫుల్ స్టాఫ్ పెట్టాలని నిర్ణయం తీసుకుందట. బీజేపీ రాష్ట్ర సంస్థాగత ఇన్‌ఛార్జ్ సునీల్ బన్సల్.. రెండురోజుల పాటు తెలంగాణలో పర్యటించారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలు, నేతల మధ్య సమన్వయంపై విడివిడిగా నేతలతో భేటీ అయ్యారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలకు మధ్య గ్యాప్ ఎందుకొచ్చిందనే అంశాలపై బన్సల్ ఆరా తీసినట్లు సమాచారం.తమ నియోజకవర్గాల్లో పార్టీ నేతల తీరుతో ఎదురవుతున్న ఇబ్బందులను సునీల్ బన్సల్‌కు పార్టీ నేతలు, శ్రేణులు చెప్పుకున్నారట. వారంతా సమస్యలను బన్సల్ దృష్టికి తీసుకెళ్లారనే వార్తలు గుప్పుమంటున్నాయి. పార్టీ సిద్ధాంతం తెలిసిన వారిమని.. సీనియర్ అనే భావంతో కొందరు. కొత్తవారిని పార్టీలో తక్కువ చేసి చూస్తున్నారంటూ బన్సల్‌కు ఫిర్యాదు చేసినట్లు టాక్ నడుస్తోంది. సభ్యత్వ నమోదు జరుగుతున్న తీరుపైనా ప్రజాప్రతినిధులను.. పార్టీ రాష్ట్ర ఇంఛార్జ్ అడిగి తెలుసుకున్నారట. పార్టీ అంతర్గత వ్యవహారాలను మీడియా ముందు ఎవరూ ప్రస్తావించవద్దని.. సునీల్ బన్సల్ తెలంగాణ నేతలకు కఠినంగానే చెప్పినట్లు సమాచారం.మొత్తానికి తెలంగాణ బీజేపీ నేతలకు హైకమాండ్ బిగ్ టాస్క్ ఇచ్చినట్టేనని అంటున్నారు.

# పోలీసు, పొలిటికల్ వర్గాల్లో సంచలనంగా మారిన అజ్ఞాత వ్యక్తి లేఖ..

-మొదటిపేజీ తరువాయి

చెందిన పోలీసు అధికారులు ముఠాగా ఏర్పడి అక్రమాలకు పాల్పడుతున్నారని... ఏకంగా ఓ నిధిని ఏర్పాటు చేసి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా 2004 బ్యాచ్ వాళ్లే లా అండ్ ఆర్డర్ పోస్టింగుల్లో ఉండాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. అందుకోసం తమ నిధి నుంచి ప్రజాప్రతినిధులకు ఎంతైనా చెల్లిస్తారని ఆరోపణలు గుప్పించారు. 10 నుంచి 50 కోట్ల ఆస్తులు కూడబెట్టారంటూ ఆకాశరామన్న ఉత్తరం రాశాడు. ఎనిమిదేళ్లుగా జరిగిన పోస్టింగుల వివరాలు సేకరిస్తే అంతా బయటపడుతుందంటూ అజ్ఞాత వ్యక్తి లేఖలో పేర్కొన్నాడు. ప్రస్తుతం ఈ లేఖ పోలీసు, పొలిటికల్ వర్గాల్లో సంచలనంగా మారింది.

**కూతురి స్నేహితురాలిపై కన్నేసి**

కాగా.. వరంగల్‌లో ఇటీవల చోటు చేసుకున్న రెండు ఘటనలు సంచలనంగా మారాయి. మహిళలను, చిన్నారులను రక్షించాల్సిన పోలీసులే వారిపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. వరంగల్‌లో మహిళలు, చిన్నారుల పట్ల పోలీసులు అసభ్యంగా ప్రవర్తించిన ఘటనలు సంచలనం రేపాయి. హన్మకొండ జిల్లా ఖాజీపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసం ఉండే సీఐ రవికుమార్.. ఓ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఆయన నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో కూతురి స్నేహితులిపై కన్నేసిన సీఐ.. బాలిక ఒంటరిగా ఉన్న సమయంలో లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. దీంతో సీఐ నుంచి తప్పించుకున్న బాలిక.. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేసింది. ఈ ఘటన ఈనెల 9న జరిగినప్పటికీ బాధితులు ఈనెల 22న ఖాజీపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఐ రవికుమార్‌పై ఫోక్సో కేసు నమోదు అయ్యింది.

**తల్లితో సన్నిహిత్యం.. ఆపై కూతురిపై కూడా**

అలాగే కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌లో గతంలో ఎస్సైగా పనిచేసి తర్వాత సీఐగా పదోన్నతి పొందిన సంపత్ కుమార్‌పై ఇటీవల ఫోక్సో చట్టం కింద కేసు నమోదు అయ్యింది. కేయూలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆయన తన స్టేషన్ పరిధిలో ఓ మహిళతో సన్నిహిత సంబంధాలు నడిపినట్లు సమాచారం. ఈ విషయంపై సదరు మహిళ భర్త వెళ్లి పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా.. సంపత్ కుమార్‌ను ఏఆర్‌కు అటాచ్ చేశారు. ఆపై సీఐగా పదోన్నతి పొంది ఖమ్మం జిల్లాకు అటు నుంచి భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లినా కూడా మహిళతో సన్నిహిత సంబంధం కొనసాగించినట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో సదరు మహిళ కన్న కూతురిపై కన్నేసిన పోలీసు అధికారి లైంగిక దాడికి యత్నించినట్లు కేయూ పీఎస్‌లో బాలిక తల్లి ఫిర్యాదు చేసింది. దీంతో సీఐ సంపత్ కుమార్‌పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ రెండు ఘటనలు వరంగల్ వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించాయి.

# ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణకు ప్రెస్ క్లబ్ సభ్యుల వినతి

## నివేశన స్థలాల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి



**హుజురాబాద్:** హుజురాబాద్ జర్నలిస్టులకు పంపిణీ చేసిన నివేశన స్థలాల సమస్యను పరిష్కరించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎల్ఎండి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనకు వినతి పత్రం అందించారు. గత రెండు రోజుల క్రితం ఇదే విషయమై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు సైతం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కో -కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరి సాయి కృష్ణ లు మాట్లాడుతూ.. నివేశన స్థాలాలకు సంబంధించి కోర్టు కేసు సమస్యను పరిష్కరించాలని, అలాగే ఈఎన్ సి సర్టిఫికెట్ ఇప్పించాలని కవ్వంపెల్లికి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించి హుజురాబాద్ జర్నలిస్టుల నివేశన స్థలాలకు సంబంధించి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల నివేశన స్థలాల విషయంలో సానుకూలంగా ఉందని తప్పకుండా తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన పేర్కొన్నట్లు చెప్పారు.

# అందోళన వద్దు..ఫీజు రీయంబర్స్ మెంట్ వస్తుంది

**కరీంనగర్ :** విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించే పనిలో ఉన్నామని రాష్ట్ర బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళ అద్దె బకాయిలు చెల్లించాలని తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ షూస్ పంపిణీ చేశారు. జిల్లాలో 23 వేల మంది విద్యార్థులకు ఇ-బతీ కింద షూస్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వేసవి సెలవులకు ముందే పాఠశాలలో మార్పు తేవాలనే ఉద్దేశ్యంతో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద అన్ని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో 25 వేల పాఠశాలలో 1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. మోడల్ స్కూల్ లో పదేళ్ళ తరువాత ట్రాన్స్ఫర్ జరిగిందని, 19 వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, 35 వేల మందికి బదిలీలు చేశామని తెలిపారు. శానిటేషన్ సిబ్బంది కోసం నిధులు కేటాయిస్తున్నామని, ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. డ్రింకింగ్ వాటర్ అందిస్తున్నామన్నారు. ఉన్నత శిఖరాలకు అదిరోధించాలంటే విద్యార్థులు శ్రమ పడాలి.. మీకు ఏమైనా ఇబ్బంది ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. షూ పంపిణీ చేయగానే మధ్యాహ్న భోజనం పెట్టగానే మీ లైఫ్ స్టైల్ మారదని, మీరు ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే కష్టపడాలని సూచించారు.

# జీవన్ రెడ్డికి సంఘీభావం వ్యక్తి చేసిన మధు యాష్కి

**కరీంనగర్ :** కాంగ్రెస్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన ఆందోళనకు మద్దతు పెరుగుతోంది. కాంగ్రెస్ నేతలుపార్టీ ఫిరాయింపులపై అసంతృప్తితోపాటు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎంపి మధు యాష్కి శనివారం నాడు జగిత్యాలలో జీవన్ రెడ్డిని కలిసి సంఘీభావం తెలిపారు. నాలుగు రోజుల క్రితం హత్య గురైన గంగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. మధు యాష్కి మాట్లాడుతూ పోలీసుల నిర్లక్ష్యం వల్లే గంగారెడ్డి హత్యకు గురయ్యాడు. పదే పదే పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎందుకు చర్య తీసుకోలేదో సమాధానం చెప్పాల్సి ఉంటుంది. పోలీసులు ఇంకా బిఆర్ఎస్ రాజ్యం అనుకుంటున్నారా? అని ఆవేదన వ్యక్తం చేసారు. పోలీసులు అధికారులు ఇంకా బిఆర్ఎస్ అధికారులు ఉన్నట్లు భావిస్తున్నారు. గంగారెడ్డి లాంటి కార్యకర్తల కృషి వల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు ప్రేమతో చేరలేదు. అక్రమ ఆస్తులు కాపాడుకోవడానికి రాజకీయ భవిష్యత్తు కోసం కాంగ్రెస్ లో చేరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలుస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బిఆర్ఎస్ నేత కేటీఆర్ పదేపదే అనడంతో కొందరు కాంగ్రెస్ లో చేరారు. పాత కాంగ్రెస్ నాయకులను నిర్వీర్యం చేసేలా, అవమానపరిచేలా చేరికలు జరగడం మంచిది కాదు. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళాం. కాంగ్రెస్ నాయకులకు అవమానాలకు గురికాకుండా అసలు సిసలైన కాంగ్రెస్ కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు ఇవ్వాలని అధినాయకత్వానికి చెప్పాం.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆందోళనకు దిగిన పోలీసులు.

**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్లలో పోలీసులు అందోళనకు దిగారను. 17వ బెటాలియన్ కమాండెంట్ ఆఫీస్ ముందు ధర్నా చేసారు. వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆవేదనతో ఆందోళన కు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. తెలంగాణలో ఒకే పోలీసు విధానం ఉండాలని డిమాండ్ చేసారు. డ్యూటీ పేరుతో కుటుంబాలకు దూరం చేస్తున్నారని అవేదన చెందారు. తమిళనాడు, కర్ణాటక మాదిరిగా పోలీస్ విధానాన్ని అమలు పరుచాలని డిమాండ్ చేసారు. బెటాలియన్ లో కూలీ పనులు, చెత్త ఏరే పనులు, మట్టి పనులు చెయిస్తున్నారని ఆందోళన కు దిగారు. సంబంధం లేని పోలీసు డ్యూటీలు వేసి వాగులో ఇసుక, మిషన్ భగీరథ పైపులు దొంగతనంగా తేవాలని కమాండెంట్ హుకుం వేసాడని పైపులు తెచ్చామని అన్నారు. మా పై ఆంధ్ర అధికారుల పెత్తనం చేస్తున్నారని ధ్వజం ఎత్తారు.

# నరకాసుర వధ ను విజయవంతం చేయండి

**– ఉత్సవ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):**

అక్టోబర్ 30న ఉర్సు గుట్ట వద్ద జరుగు నరకాసుర వధ ఉత్సవాలను వీక్షించడానికి అధిక సంఖ్యలో ప్రజలు రావాలని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ పిలుపునిచ్చారు. శనివారం నరకాసుర వద ఉత్సవ కమిటీ కన్వీనర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో మంత్రి నివాసంలో కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి చేతుల మీదుగా నరకాసుర వధ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రాచీన పురాణాలలో జరిగిన సంఘటనను నేటి తరాలకు తెలియజేయడానికి ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నరకాసుర వధ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామలరావు, సహాయ కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్ దూడ కొమురెల్లి, మిర్యాల ఆదిత్య, కుండే రాజు, తౌటం నరసింహ, తదితరులు వున్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన

**– సీనియర్ నాయకులు ఈగ మల్లేశం**



**వర్ధన్నపేట అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):**

వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన బరిగేల కొమ్మాలు ఇటీవలే మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించిన కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం . వీరితో పాటు సిలువేరు కుమారస్వామి, తూళ్ళ కుమార స్వామి, తుమ్మల రవీందర్, సుధాకర్, కొండేటి మహేందర్, కొండేటి శ్రీనివాస్, సిలువేరు రాజు, ఐత యాకాంతం, కరిమిల్ల సంపత్ రావు, చిమ్మని గోపి, రాజు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# సిపిఎం మండల కార్యదర్శి గా అలవాల సత్యవతి

**గార్ల, అక్టోబర్ 26(ప్రజా జ్యోతి)**

గార్ల మండల సిపిఎం గార్ల మండల నూతన కార్యదర్శి కార్యదర్శి గా అలవాల సత్యవతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం స్దానిక వర్తక సంఘం భవనంలో సీతారాం ఏచూరి నగర్, సూర్ణపు సావిత్రమ్మ ప్రాంగణంలో జరిగిన ఆ పార్టీ 9 వ మండల మహాసభ లో ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా నాయకులు కందునూరి కవితా, భూక్య హరి,మండల నాయకులు ఉన్నారు.

సిపిఎం మండల కార్యదర్శి గా ఎన్నికైన సత్యవతి కుటుంబ నేపథ్యం గార్ల సిపిఎం పార్టీ మొదటి తరం నాయకురాలు గార్ల మాజీ ఎంపీటీసీ క్రి”శే కామ్రేడ్ అలవాల సుభద్రమ్మ వారసులు సిపిఎం ప్రజానాట్య మండలి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు అలవాల రామకృష్ణ సతీమణి అలవాల సత్యవతి ఉమ్మడి ఖమ్మం జిల్లా లో సిపిఎం ప్రజానాట్య మండలి లో గాయకూరలిగా గార్ల మండల సిపిఎం మహిళా సంఘం(ఐద్వా) కార్యకర్త గా, మండల కార్యదర్శి గా, ఇల్లందు డివిజన్ అధ్యక్షురాలిగా, ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ సభ్యురాలుగా, సిపిఎం పార్టీ గార్ల మండల



కమిటీ సభ్యురాలిగా మరియు మండల కార్యవర్గం సభ్యురాలుగా, పార్టీ గార్ల మహిళా శాఖ కార్యదర్శిగా,సిపిఎం పార్టీ ఇల్లందు డివిజన్ కమిటీ సభ్యురాలిగా, గార్ల గ్రామపంచాయతీ 7వ వార్డు సభ్యురాలుగా చేసి అంచలు అంచాలు ఎదిగి ఇప్పుడు సిపిఎం పార్టీ గార్ల మండల కార్యదర్శిగా నియామకం అయినారు. నియామకం పట్ల సిపిఎం పార్టీ నాయకులు,అఖిల పక్ష నాయకులు,పుర ప్రముఖులు అభినందించారు.

# రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ధనుష్ సిద్ధార్థ,రామ్ చరణ్



ఉప్పర ధనుష్ సిద్ధార్థ



కొమిరె రామ్ చరణ్

**గార్ల, అక్టోబర్ 26(ప్రజా జ్యోతి)**

గార్ల మండల బాస్కెట్ బాల్ అసోసియేషన్ నుండి ఈ నెల 25 న వరంగల్ ఉమ్మడి జిల్లాల అండర్ 19 విభాగం లో జరిగినటువంటి బాస్కెట్ బాల్ క్రీడా నుండి మహబూబాబాద్ జిల్లా ద్వారా రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ క్రీడా సెలక్షన్లో గార్ల మండలానికి చెందిన క్రీడాకారులు పురుషుల అండర్ 19 విభాగంలో ఉప్పర ధనుష్ సిద్ధార్థ, కొమిరే రామ్ చరణ్ , సెలెక్ట్ అయ్యారు. గార్ల మండల బాస్కెట్ బాల్ అసోసియేషన్ నుండి సెలెక్ట్ అయినటువంటి వీరిని గార్ల ఎస్సై జీనత్ కుమార్,గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్,గార్ల మండల ప్రముఖులు ప్రశంసించారు. అతి కొద్ది కాలంలోనే క్రీడల పట్ల మక్కువతో నేర్చుకొని సరియైన వసతులు లేకున్నా ఉన్న దాంట్లోనే నేర్చుకొని రాష్ట్ర జాతీయ స్థాయిలో ఆడుతున్నటువంటి క్రీడాకారులను కొనియాడారు. కావునా గార్ల హై స్కూల్ ఆవరణంలో ఉన్నటువంటి ఈ యొక్క బాస్కెట్బాల్ క్రీడా మైదానంలో గార్ల ప్రజాప్రతినిధులు,అధికారులు స్పందించి మాకు సిమెంట్ కోర్టు త్వరగా వేయిస్తే, నైపుణ్యం గల క్రీడాకారులను తయారు అయ్యే అవకాశం ఉందని అధికార ప్రతినిధులు బాస్కెట్ బాల్ క్రీడా మైదానం లో సీసీ కోర్టు వేయించగలరు అని గార్ల బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ సూత్రపు జయశంకర్ కొరినారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ చైర్మన్: వి.రామన్న , వైస్ చైర్మన్, హై స్కూల్ హెడ్మాస్టర్ నరసింహ, ప్రెసిడెంట్ చలమల నటేష్ (%జ× శీట జూశీశ్రీఱఎవ%), సెక్రెటరీ: సూత్రపు జయశంకర్, వైస్ ప్రెసిడెంట్: కత్తుల ప్రశాంత్, తోడేటి రాము, గిన్నారపు శేఖర్ జాయింట్ సెక్రెటరీ:ఉప్పరి శ్రీనివాస్, బుర్ల చంద్రశేఖర్(కోచ్), రెడ్డిమాల్ల ఉమేష్, ట్రెజరరీ: రావుక ఆసీస్ జైన్,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్: అలవాల పవన్ సుమంత్,ఇజాస్ (కోచ్), జిల్లా నాగరాజు, గద్దపాటి నరసింహారావు, మహేష్ ,ఏసుమల్ల రాజశేఖర్, సీనియర్ క్రీడాకారులు వినోద్, సుమన్, చక్రి ,క్రాంతి, వీరందరు కూడా వీరి పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# చిన్న బంజారా గ్రామపంచాయతీ పరిధిలో మూడు తండాలకు సిమెంట్ బల్లాల బహుకరణ

**–తేజావత్ హరిసింగ్ జ్ఞాపకార్థం.**

**గార్ల, అక్టోబర్ 26(ప్రజా జ్యోతి)**



గార్ల మండలం చిన్న బంజారా పంచాయతీలో కట్టుకుంటతండా, కేలోత్ తండా, చిన్నబంజార మూడు గ్రామాలకు 16 పెద్ద సిమెంటు బల్లాలు ప్రజల సౌకర్యార్థం గాను హరిసింగ్ జ్ఞాపకార్థం అక్టోబర్ 26న బహుకరణ చేయడం జరిగినది. భవిష్యత్తులో తేజావత్ హరి సింగ్ పేరున ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ముందు ఉంటామని,గతంలో కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలచే పాలుపంచుకున్నామని అన్నారు.పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి తేజావత్ శారద ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల నుండి తండా నాయకులు పెద్దలు యువకులు కేలోత్ మోహన్, లక్ష్మణ్,చిన్నోడా,బాధావత్ ధర్మ, భూక్య తోప, లావణ్య, వీర, మోహన్, బిచ్చ, రాము, వినోద్, భూక్య రమేష్, రూప్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి



పరకాల, అక్టోబర్ 26, ప్రజా జ్యోతి.

పరకాల డిపో నుండి కాళేశ్వరం నుండి గుంటూరు వరకు వయా పరకాల మీదుగా కొత్త ఆర్టీసీ డీలక్స్ బస్సులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. స్వయంగా ఎమ్మెల్యే పరకాల బస్టాండ్ నుండి వ్యవసాయ మార్కెట్ వరకు బస్సును నడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్



ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం అని అన్నారు. కార్మికుల సంక్షేమం,ఆర్టీసీ పరిరక్షణకు, ప్రయాణికుల సౌకర్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు





**– హనుమకొండ జిల్లా డిఆర్వో వై.వి.గణేష్.**

హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 26, ప్రజా జ్యోతి.

ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాలులో యువత మత్తు పదార్థాల నియంత్రణపై హనుమకొండ జిల్లా డి.ఆర్.ఓ వై.వీ గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలపై అధికారులు వివరించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడంలో తమ కుటుంబీకుల బాధ్యత కీలకం అని అన్నారు. తమ పిల్లల ఆహారపు అలవాట్లపై ప్రతి రోజు నిఘా ఉండాలన్నారు. ఎదిగే టీనేజ్ పిల్లల పట్ల తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ అవసరం అని అన్నారు. చదువు చెప్పే టీచర్ తమ విద్యార్థి యెక్క ఆలోచన విధానాలు , వారి వ్యవహార శైలి , అలవాట్ల పై ప్రత్యేక శ్రద్ధ అవసరం అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు అయిన విద్యార్థిని దగ్గరలో ఉన్న అధికారుల దృష్టి కి తీసుకొని వెళ్ళి వారిని రి-హాబిలిటేషన్ సెంటర్లకు తీసుకెళ్ళి చికిత్స అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి పాఠశాల, కళాశాల పరిసర ప్రాంతాలలో ఉన్న పాన్ షాప్లు , చిన్న చిన్న సిగరెట్ విక్రయ దుకాణాల పట్ల నిరంతర నిఘా ఉండేలా చూసుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల అరికట్టడం లో పోలీసులదే ముఖ్య పాత్ర అన్నారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కమర్షియల్, అనుమానాస్పదంగా ఉన్న ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేయాలన్నారు.మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ అదనపు డి.సి. పి సలీమా మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేసే కార్యక్రమం ముమ్మరం చేసి , ప్రభుత్వ , ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలలు , జూనియర్ కళాశాలల చుట్టు పక్కల అవరణాలల్లో ఉన్న ఏ ఒక్క పాన్ షాపు , సిగరెట్ విక్రయ దుకాణాల ఉండకుండా చూడాలని పోలీసు అధికారులు ఆదేశించారు. అనుమానాస్పదంగా తిరిగే వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100 , టోల్ ఫ్రీ 1908 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు కోరారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆరీవో నారాయణ, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఏ.సి.పిలు, నార్కోటిక్స్ , పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా బాంబుల దుకాణాలు నెలకొల్పవద్దు

**– దామెర ఎస్సై అశోక్**

దామెర, అక్టోబర్ 25, (ప్రజా జ్యోతి):

అనుమతులు లేకుండా బాంబుల దుకాణాలు నెలకొల్పవద్దని దామెర ఎస్సై కొంక అశోక్ తెలిపారు. దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామ ప్రజలు మరియు దుకాణదారులు దీపావళి పండుగ పురస్కరించుకుని ఎవరైనా బాంబుల దుకాణాలను (%ఖీఱతీవ ఎతీఱషఎవతీం ఒష్ట్రశీజూ%) నెలకొల్ప దల్చినవారు ముందస్తుగా పోలీసు వారి అనుమతి మరియు అన్ని రకముల ప్రభుత్వ అనుమతులు తీసుకున్న తర్వాతనే అట్టి దుకాణాలను నిర్వహించాలన్నారు. ఎవరైనా పోలీసు వారి ముందస్తు అనుమతులు లేకుండా వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసినచో వారిపై చట్టపరమైన చర్యలు




తీసుకుంటామన్నారు. ప్రజలు ఇలాంటి దుకాణాలను గుర్తించినచో 100 కాల్ ద్వారా పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ వైద్య పరీక్షలు



వాజేడు, ప్రజాజ్యోతి:

ములుగు జిల్లా వాజేడు మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీ పరిధిలోగల ఇప్పగూడెం గ్రామంలో మాత, శిశు సంరక్షణ వైద్యాధికారి డాక్టర్ యోహిత ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి బాలింతలను, గర్భావతులను, మధుమేహం, రక్తపోటు, ఇతర వ్యాధులు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ నెలలో డెలివరీకి ఉన్న ఒక గర్భవతిని ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం డాక్టర్ యోహిత మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మూడు రోజులుగా నిల్వ ఉన్న నీటిని పారబోయాలని, రాత్రిపూట దోమతెరలను వాడాలని ప్రజలకు తెలిపారు. గ్రామాలలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున చిన్న పిల్లలను ఒంటరిగా బయటకి పంపవద్దని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అలాగే ఎన్ సి డి కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికి రక్తపోటు, మధుమేహం, ఇతర వ్యాధుల పట్ల వైద్య సిబ్బందిచే పరీక్షలు నిర్వహిస్తామని, ఏరోజు ఏగ్రామంలో నిర్వహిస్తామనేది ఆశా కార్యకర్తల ద్వారా ముందు రోజునే సమాచారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ లు కోటిరెడ్డి, వెంకటరమణ, స్టాఫ్ నర్స్ అనూష, ఆశా కార్యకర్తలు మాలతి, శివకుమారి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతికి తరలిన భజన మండలి



బచ్చన్నపేట అక్టోబర్ 26(ప్రజాజ్యోతి):

మండలంలోని బండనాగారం గ్రామానికి చెందిన శ్రీ రామలింగేశ్వర భజన మండలి సభ్యులు శనివారం శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానంనకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా భజన మండలి అధ్యక్షులు, అర్చకులు జంగిలి అంజనేయులు మాట్లాడుతూ తిరుమత తిరుపతిలో శ్రీ వెంకటేశ్వరస్వామి సమేత అలివేలు మంగ, పద్మావతిల సన్నిధిలో భజన చేసే భాగ్యం లభించడం పూర్వజన్మ సుకృతమన్నారు. దేవుళ్లకు సేవలను చేసినందులకే ఈ అవకాశం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులుబత్తిని బాలమల్లు, పెసరు ధర్మయ్య. సవాదు మల్లారెడ్డి. నర్సమ్మ, జ్యోతి, ఎర్రోజు శ్రీనివాస్, పల్లపు రామకృష్ణ, మానెపల్లి రమేష్, ఇజ్జగిరి కిష్టయ్య, ఉత్కం సత్తయ్య పలువురు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే నా జీవితం అంకితం

**-బండారి ఓదెలు**

**-ప్రజల ఆశీస్సులు.. గండ్ర సత్యన్న దీవెనలతో కొర్కిశాల సర్పంచ్ గా బరిలోకి**

**-సౌమ్యుడిగా.. విద్యావంతుడిగా గుర్తింపు**

**మొగుళ్ళపల్లి 26 ప్రజా జ్యోతి:**



ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేయనున్నట్లు..ప్రజల ఆశీస్సులు..గండ్ర సత్యన్న దీవెనలతో కోర్కిశాల సర్పంచ్ గా బరిలో ఉండబోతున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని కోర్కిశాల గ్రామానికి చెందిన బండారి ఓదెలు తెలిపారు. వివరాల్లోకి వెళితే బండారి సారమ్మ-బొంద్యాలు దంపతులకు ముగ్గురు కుమారులున్నారు. అందులో రెండో సంతానంగా జూన్ 10, 1991న జన్మించిన బండారి ఓదెలు విద్యాభ్యాసం 1 నుంచి 7వ తరగతి వరకు యుపిఎస్ కోర్కిశాలలో, 7 నుంచి 10వ తరగతి వరకు జడ్.పి.హెచ్.ఎస్ మొగుళ్ళపల్లిలో, ఇంటర్ స్రవంతి కాలేజీ జమ్మికుంటలో, డిగ్రీ అరోరా కాలేజీ హన్మకొండలో ఉన్నత విద్యనభ్యశించిన ఆయన ఆ తర్వాత తన తల్లిదండ్రుల కోరిక మేరకు వ్యవసాయ పనులు చేస్తున్నాడు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ..అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో చేరి విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను పునికిపుచ్చుకున్న ఓదెలు 2010 సం:లో గండ్ర సత్యన్న వీరాభిమానిగా మారి ఆయన అడుగు జాడల్లో నడుస్తూ..ప్రజా సమస్యలపై పోరాడుతూ..నాటి అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు తలోగ్గక, భయభ్రాంతులకు గురిచేసిన జంకక గండ్ర సత్యన్నను ఎమ్మెల్యేగా చూడడమే తన లక్ష్యంగా పెట్టుకున్నాడు. గండ్ర సత్యన్న టిడిపి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న సమయంలో బండారి ఓదెలు టిడిపి కోర్కిశాల గ్రామ శాఖ అధ్యక్షుడిగా పనిచేసి ప్రజలతో మమేకమై మంచి గుర్తింపు పొందాడు. సౌమ్యుడిగా..విద్యావంతుడిగా మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న బండారి ఓదెలు రిజర్వేషన్లు సహకరిస్తే త్వరలో జరగబోయే గ్రామ సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేస్తే గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు గ్రామస్తులు బహిరంగంగానే చర్చించుకోవడం గమనార్హం.

# అక్రమంగా మొరం తరలిస్తే చర్యలు తీసుకుంటాం

**– తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి**



**దామెర, అక్టోబర్ 26, (ప్రజా జ్యోతి):**

అక్రమంగా మొరం తరలిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి హెచ్చరించారు. శుక్రవారం మొరం తరలిస్తున్న ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. దామెర మండలం ల్యాదళ్ల గ్రామంలో రైతు గుట్ట నుండి అక్రమంగా మొరం తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేశారు. సీజ్ చేసిన ట్రాక్టర్లను తహసిల్దార్ ఆఫీస్ కి తరలించారు.

# వార్షిక రాష్ట్ర సదస్సులో పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 26, ప్రజా జ్యోతి.**

వరంగల్ వేదికగా మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ లో జరిగిన అబస్ట్రేట్రిక్స్ మరియు గైనకాలజీ తెలంగాణ చాప్టర్ 7వ వార్షిక రాష్ట్ర సదస్సులో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుండి సుమారు 2వేల మంది గైనకాలజిస్టులు హాజరైన ఈ సమావేశాన్ని జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రధానంగా గైనకాలంజస్ట్ లు మహిళలు కాబట్టి మహిళల మానసిక, ఆరోగ్య విషయాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. మహిళలకు వివిధ దశలలో వచ్చే అనారోగ్య సమస్యలను వారికీ అర్థం అయ్యే విధంగా వివరించాలని అన్నారు. కౌమార దశ నుండి గర్భిణీలు, మోనోపాజ్, క్యాన్సర్, వయో వృద్దులు ఎదుర్కొనే సమస్యల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. రక్త హీనంత, పౌష్టిక ఆహార లోపం వంటి వాటితో పాటు క్యాన్సర్ స్క్రినింగ్ టెస్ట్ లు చేయాలని అన్నారు. కోవిడ్ తర్వాత డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలతో సతమతమౌతున్నారని కావున మానసిక సమస్యలు, మెంటల్ హెల్త్ పై కూడా దృష్టి సారించాలని వివరించారు. రానున్న రోజులలో కేంద్ర ప్రభుత్వం నుండి రీసెర్చ్ మరియు పరిశోధనలు చేయడానికి అధిక నిధులు కేటాయించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఆధునిక శస్త్ర చికిత్సలు, వ్యాధులపై పరిశోధనలు జరిపే విధంగా కూడా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మహిళా సాధికారత అంటే కేవలం ఆర్థికంగానే కాకుండా ఆరోగ్యంగా కూడా బలంగా ఉన్నప్పుడే నిజమైన సాధికారత సాధించినట్లు అవుతుందని తెలిపారు. ఇంత మంచి సమావేశాన్ని వరంగల్ వేదికగా నిర్వహించినందుకు ప్రత్యేక అభినదనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళోజి హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కర్ణాకర్ రెడ్డి, డాక్టర్ శాంత కుమారి, డాక్టర్ జాముననదేవి, డాక్టర్ నరసింహా రెడ్డి, డాక్టర్ సంధ్యా రాణి, డాక్టర్ మధు చంద్ర, ఇతర గైనకాలంజస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు విడుదల చేయాలి

**– ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత .**

**మరిపెడ,అక్టోబర్26(ప్రజా జ్యోతి)**




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 8200 కోట్ల రూపాయల స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని శనివారం మరిపెడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ సైదులు కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చే ముందు విద్యార్థులను అడ్డం పెట్టుకొని విద్యార్థులకు ఉద్యోగాలు ఇస్తామని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తానని అదేవిధంగా స్కూల్లలో,కాలేజీలలో స్కావెంజర్లును ఏర్పాటు చేస్తానని మరియు అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపు లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని మోసపూరితమైన మాటలు చెప్పి అధీకారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల ఊసే లేదని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న 8,200 కోట్ల రూపాయల స్కాలర్షిప్లను విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే,మంత్రుల ఆఫీస్ లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలిపాక వీరేందర్,నాయకులు శరత్,మనోజ్, మనిషా,సృజన, వైష్ణవి,స్పందన, మురళి,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు

**– ప్రస్తుత ప్రెసిడెంట్ ను గెలిపించాలంటూ ప్రచారం**

**దామెర, అక్టోబర్ 26, (ప్రజా జ్యోతి):**



పీఆర్టీయు దామెర మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు. మండలంలోని ముస్త్యాలపల్లి, ఊరుగొండ పాఠశాలలో ఓటరు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి భగవాన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నర్సింగ రావు పాల్గొన్నారు. ప్రస్తుత పీఆర్టీయు స్టేట్ ప్రసిడెంట్ శ్రీపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. ఓటరు నమోదు చేస్తూ, వరంగల్ నల్గొండ ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థిగా శ్రీపాల్ రెడ్డి ని గెలిపించాలని వారు కోరారు.

# సింధు కు అభినందనల వెల్లువ

మరిపెడ,అక్టోబర్26(ప్రజా జ్యోతి)

ఈనెల 25వ తారీఖున వరంగల్ లో ని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి టైక్వాండో అండర్ 14 పోటీల్లోమహబూబాబాద్ జిల్లాలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన పున్నెపుర్తి సింధు ఎల్లంపేట జడ్పీ పి ఎస్ ఎస్ నందు 9వ తరగతి చదువుతున్నది. టైక్వాండో ఎస్ జి ఎఫ్ SGF అండర్ 14 పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించి ఈనెల 26, 27,28 తారీఖున వికారాబాద్ జిల్లాలోని తేజ ఫంక్షన్ హాల్ నందు జరగబోవు SGF U/ 14 రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లోపాల్గొంటున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.భాస్కర్ రావు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు రాంబాబు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు క్రీడాకారులు సింధు ను అభినందించారు. టైక్వాండోలో సింధు రాణించడానికి శిక్షణను ఇచ్చిన టైక్వాండో కోచ్ కల్లేపల్లి రమేష్ ని అభినందించారు.సింధు గత సంవత్సరం సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ ద్వారా రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు సెలెక్ట్ అవ్వడం ఎంతో గర్వకారణం అని



ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం మరియు వ్యాయామ ఉపాధ్యాయులు రాంబాబు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# జిల్లా కో ఆర్డినేటర్ గా పోలేపాటి సందీప్ నియామకం

వరంగల్ సిటీ, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ గా నగరంలోని 17వ డివిజన్ దూపకుంటకు చెందిన పోలేపాటి సందీప్ నియమితులయ్యారు. కళాకారుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డా. చీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రాష్ట్ర కన్వీనర్ యేల్ల పోశెట్టి ఇట్టి నియామకం చేపట్టారు. పోలేపాటి సందీప్ సాంస్కృతిక, రంగస్థలం కళా ప్రదర్శనలు మరియు తెలంగాణ ఉద్యమ కాలంలో ధూంధాం ఆటపాటల కార్యక్రమాలలో అందించిన సేవలను గుర్తించి నియామకం చేపట్టినట్లు తెలిపారు. ఇట్టి పదవిలో మూడు సంవత్సరాల పాటు కొనసాగుతారని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియామకానికి సహకరించిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు గడ్డం సుధాకర్ కు రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. నిరుద్యోగ కళాకారులకు సరైన న్యాయం లభించే విధంగా రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి



పోరాడుతానని ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు కూడా ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి

**-టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్.**

కేసముద్రం ,అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):

శనివారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మీడియాతో మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాల పనిచేసే ఉపాధ్యాయులకు ఓటు హక్కు లేకపోవడం మరీ విడ్డూరంగా ఉందని అన్నారు . సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు కాదా అని ప్రశ్నించారు . సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుల పట్ల ఇంత చులకన భావం సరికాదన్నారు. వారికి ఓటు హక్కు కల్పించకపోవడం వారిని అవమానించినట్టేనని, ఇలా వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలల సంఖ్య ఎక్కువగా ఉంటుందని కావున సెకండ్ గ్రేడ్ టీచర్స్ సంఖ్య కూడా ఎక్కువే ఉంటుందని , ఇలా అధిక సంఖ్యలో ఉన్న ఉపాధ్యాయులకు ఓటు హక్కు ఇవ్వకపోవడం ఏంటని ఆయన వాపోయారు. ప్రాథమిక పాఠశాలల సమస్యల మీద గాని ఆ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయ సమస్యలపై గాని శాసనమండలిలో ప్రస్తావించి ,ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించేది ఉపాధ్యాయ ఎమ్మెల్సీనే అని, ఈ ఎమ్మెల్సీ బాధ్యత తీసుకోవాలంటే , ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల మద్దతుతో గెలిచినప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుందని ,అప్పుడు మాత్రమే గెలిచిన ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుడు బాధ్యత గా వ్యవహరిస్తాడని , సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాడని అన్నారు. అలా చేయని పక్షంలో



అతన్ని ప్రశ్నించే హక్కు ఈ ఉపాధ్యాయులకు ఉంటుందని అన్నారు. ప్రాథమిక పాఠశాలల మరియు ఉపాధ్యాయుల సమస్యల మాట శాసనమండలిలో ఎమ్మెల్సీ నోట రావాలంటే తప్పనిసరిగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పని చేస్తున్న, ఉపాధ్యాయులకు ఓటు హక్కు ఉండాల్సిందేనన్నారు . విద్యార్థి దశలో అతి కీలకమైన ప్రాథమిక విద్యా దశలో వారి సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్న ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించడం అంటే విద్యార్థి మరియు పాఠశాల అభివృద్ధికి దోహదం చేసినట్టేనన్నారు ఇప్పటికైనా అన్ని రాజకీయ పక్షాలు ఈ అవసరాన్ని గుర్తించి ఎన్నికల సంఘంకు నివేదించి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఓటు హక్కు ఇప్పించడానికి తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు.

# జనగామ పట్టణ అభివృద్ధి సంస్థ(జైయూడిఏ) ఏర్పాటు చేయకపోవడాన్ని

**-జనగామ జేఏసీ తీవ్రంగా కండిస్తుంది..**

**- మంగళంపల్లి రాజు (కన్వీనర్, జనగామ జిల్లా జేఏసీ )**



జనగామ జిల్లా అక్టోబర్ 26(ప్రజాజ్యోతి ):-

జనగామ జిల్లాపై గత ప్రభుత్వంలో తీవ్ర వివక్ష కొనసాగింది. జిల్లా ఇస్తా అని కెసిఆర్ మాట ఇచ్చి మళ్ళీ పోరాటం చేస్తేనే జనగామ జిల్లా ఏర్పడింది, జనగామ ప్రభుత్వ మెడికల్ కళాశాల, నర్సింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు ఇస్తా అని మళ్ళీ మాట తప్పారు ఇలా ప్రతి అంశంలో మాట తప్పి జనగామ ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వచ్చింది. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా జనగామ జిల్లా అభివృద్ధికోసం సహకరిస్తుందని ఆశగా ఎదురు చూస్తున్న జనగామ ప్రజల ఆశలపై నీళ్లు చల్లింది కాంగ్రెస్ ప్రభుత్వం కూడా. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు సం,,దగ్గరికి వస్తున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమైన పట్టణమైన జనగామ అభివృద్ధికి ఎటువంటి నిధులు కానీ, ప్రభుత్వ సంస్థలు కానీ, పారిశ్రామిక కాలనీలు కానీ ఏర్పాటు చేయలేదు. నిన్న ప్రభుత్వం ప్రకటించిన 13 కొత్త పట్టణ అభివృద్ధి సంస్థల జాబితాలో జనగామ జిల్లా కేంద్రానికి చోటు లేకపోవడం ఎంతో బాధాకరం. జనగామ ప్రజలు ప్రతి అంశంలో పోరాటం చేస్తేనే ఇస్తారా అని జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు ప్రశ్నించారు. జిల్లా ఏర్పడిన రోజునుండి జనగామ జేఏసీ జైయూడిఏ కోసం డిమాండ్ చేస్తూ వస్తున్నా ఇక్కడి నాయకులు చొరవ తీసుకోలేదు. ఇప్పటికైనా జనగామ మ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇద్దరూ కలిసి జనగామ పట్టణాభివృద్ధి సంస్థ(జైయూడిఏ) ఏర్పాటుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి జనగామ ప్రజల డిమాండ్ జైయూడిఏ నూ ఏర్పాటు చేసేలా కృషిచేయాలని, లేకుంటే అసమర్ధ నాయకులని ప్రకటించి జనగామ జేఏసీ మరో పోరాటం చేస్తుందని జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు పత్రికా ప్రకటన విడుదల చేశారు..

# పరకాల మున్సిపల్ కమిషనర్ బదిలీ



పరకాల, అక్టోబర్ 26, ప్రజా జ్యోతి.

హనుమకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ కమిషనర్ కే. నరసింహ శనివారం పరకాల నుండి బదిలీ అవడం జరిగింది. పరకాలకు ఈ సంవత్సరం ఫిబ్రవరి 16న పరకాల మున్సిపల్ కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టి ఎనిమిది నెలల లోపే పరకాల నుండి బదిలీ అవడం జరిగింది.

## రామప్పలో ముగిసిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
యునెస్కోవరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ - 2024 యువ టూరిజం క్లబ్ వాలంటీర్ క్యాంపు - 2024 కార్యక్రమంలో భాగంగా 12 రోజులుగా దిగ్విజయంగా పూర్తి చేసుకుని శనివారం వాలిడిక్టరీ ఫంక్షన్ చేయడం జరిగింది.ఈ వ్యాలిడిక్టరీ ఫంక్షన్ కు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారి కాకతీయ హెరిటేజ్ బీపీ ఆచార్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా నుండి డిప్యూటీ సూపరిండెంటింగ్ ఆర్కియాలజిస్ట్ హైదరాబాద్ సర్కిల్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ ఎం.పాండురంగా రావు,వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ - 2024 కోఆర్డినేటర్ శ్రీధర్ రావు, జిల్లా టూరిజం ఆఫీసర్ ఎం. శివాజీ,ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా కన్జర్వేషన్ అసిస్టెంట్ మాడిపల్లి మల్లేశం,యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీనియర్ ఐఏఎస్ అధికారి బీపీ ఆచార్య మాట్లాడుతూ..ఈ 12 రోజులలో వాలంటీర్స్ ఏం నేర్చుకున్నారు..ఏ విధమైన ట్రైనింగ్ తీసుకున్నారని ప్రతి ఒక్కరిని అడిగి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. తర్వాత డిస్టిక్ కలెక్టర్ మాట్లాడుతూ ట్రైనింగ్ అనేది మీకు ఒక ఐడియా జనరేట్ కావడానికి మిమ్మల్ని మోటివేట్ చేయడానికి ఉపయోగపడుతుంది కానీ మనిషికి మన వ్యక్తిత్వం వికాసం డెవలప్ చేసుకోవాలి తద్వారానే ఇలాంటి డ్రైవింగ్ సన్నీ కూడా మీకు మోటివేషన్ గా ఉపయోగపడతాయి అని అన్నారు ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ.. సక్సెస్ ఫుల్ గా మూడవసారి వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ ప్రోగ్రాం పూర్తి చేసుకున్నామని, ఈసారి తెలంగాణ ప్రభుత్వం పర్యాటక శాఖ ప్రోత్సాహంతో యువ టూరిజం క్లబ్ వాలంటీర్ ప్రోగ్రాం సైతం 40 మంది స్టూడెంట్స్ తో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 40 మందిని,మొత్తం 18 మెంబర్స్ కు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.అన్ని సబ్జెక్టులలో వివిధ రకాలైన ప్రొఫెసర్లను పిలిచి వీరికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని అన్నారు.యువ టూరిజం క్లబ్ కో ఆర్డినేటర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ మాట్లాడుతూ కార్యక్రమం చివర్లో అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ హైదరాబాద్ లోని గవర్నమెంట్ సిటీ కాలేజ్ టూరిజం స్టూడెంట్స్,పింగిళి మహిళా డిగ్రీ కాలేజ్,పీజీ కాలేజీ నుండి హిస్టరీ చదువుతున్న విద్యార్థులు, కాకతీయ యూనివర్సిటీలో హిస్టరీ అండ్ టూరిజ మేనేజ్ మెంట్ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ములుగు డిగ్రీ కాలేజీలోని విద్యార్థినీ విద్యార్థులు, ఆంధ్రప్రదేశ్,తమిళనాడు,
కెరళ నుండి విద్యార్థినీ విద్యార్థులు 18 మెంటార్స్ హాజరైనందుకు వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.యువ టూరిజం క్లబ్స్ స్టూడెంట్స్ ను పంపించిన ప్రిన్సిపాల్స్, కాలేజ్ మేనేజ్ మెంట్స్ కు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని తానై నడిపించిన పాండురంగారావుకు కాకతీయ ట్రస్ట్ కు తెలంగాణ టూరిజం సెక్రటరీ,పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డికి,ఈ ప్రోగ్రాం వెనుక పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, అర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా స్టాఫ్ తెలంగాణ టూరిజం స్టాఫ్ కు ఎండోమెంట్ శాఖ సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండండి


**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్**




**మరిపెడ,అక్టోబర్26(ప్రజా జ్యోతి)**
మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్ మద్యం మాదక ద్రవ్యాల నిషేధ అవగాహన పోస్టర్ విడుదల చేశారు. డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో గంజాయి భూతం జడలు విప్పుతోంది. విద్యార్థుల జీవితాలను మత్తులో ముంచేస్తోంది. మత్తుకు బానిసగా మారిన యువతను టార్గెట్ చేసుకున్న గంజాయి మాఫియా చివరకు వారినే ఏజెంట్లుగా మార్చి చాప కింద నీరులా తన సామ్రాజ్యాన్ని విస్తరించింది.మాదక ద్రవ్యాలు,మత్తుపదార్థాలు తీసుకుంటున్న వారిలో ఎక్కువ శాతం మంది ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారు. టీబీ, క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన జబ్బులతో మంచం పడుతున్నారు.మత్తు పదార్థాలు సరదా కోసం అలవాటు చేసుకొని వాటికి బానిసలై అతిచిన్న వయసులోనే వృద్ధులుగా కనిపించేవారు కొందరుంటే,ఇంకొంత మంది జీవచ్ఛవాల్లా కాలంగడుపుతున్నారు.ముప్పై సంవత్సరాల క్రితం యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లడం అరుదుగా ఉండేది. కానీ నేడు మత్తుపదార్థాలు సేవించే వారిలో ఎక్కువగా 15-50 సంవత్సరాల్లోపు వారు ఉండటం విచారకరం. డ్రగ్స్‌కిఅలవాటుపడ్డవారు సామాజిక సంబంధాలను కోల్పోతుంటారు, సన్నిహితులకు దూరంగా గడుపుతారు, కోపంగా ఉంటూ తరచూ ఉద్రేకానికి గురవుతూ వారిలో వారే మాట్లాడుకుంటారని అభిప్రాయం. డ్రగ్స్‌లో వివిధ రకాలు ఉంటాయి. ముక్కు ద్వారా పీల్చేవి,నోటితో తీసుకునేవి,ఇంజెక్షన్‌ల రూపంలో తీసుకునేవి, పొగపీల్చేవి.అప్పుడే ఎక్కువఅలవాటవుతూ..మొదట్లో కొందరు మాత్రమే ఈ మత్తుకు అలవాటుపడి వ్యసనంగా మార్చుకొని అక్కడితో ఆగకుండా పక్కవారిని ఈ మత్తు పదార్థాలు అలవాటు పడేలా చేసి క్రమంగా వారిని బానిసలుగా చేస్తారు. ఇలా బానిసలైన వారే ఎక్కువగా డ్రగ్స్ సప్లయ్ చేస్తుంటారు. గంజాయికి అలవాటుపడిన యువకులు మిగతావారితో పోలిస్తే ప్రత్యేకంగా కనిపిస్తారు. ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తుండాలి. ఏదైనా ప్రతికూల పరిస్థితులు ఏర్పడితే యువకులు దీనివైపు మొగ్గు చూపుతారు. అలాంటివారి ప్రవర్తన ఇంట్లోనూ వేరే విధంగా ఉంటుంది. ఒంటరిగా ఉండడం, ఆలస్యంగా నిద్రపోవడం,ఆలస్యంగా లేవడం, నేరుగా కళ్లలోకి చూడకుండా పక్కలకు చూస్తూ మాట్లాడడం లాంటివి. గంజాయి తాగేవారి కళ్లు మిగతా వారికి భిన్నంగా, కాస్త ఎరుపు రంగులో ఉంటాయి. వీరు ఒంటరిగా ఉండటానికి ఎక్కువగా ఇష్టపడతారు. మాట్లాడేటప్పుడు కాస్త తడబడుతూ ఉంటారు. శుభ్రతపై మక్కువపోయి, మాసిన దుస్తులతో తిరుగుతుంటారు. కనీసం గడ్డం కూడా చేయించుకోరు.. ఎందుకని అడిగితే అదే ఫ్యాషన్ అంటూ సాకులుచెబుతుంటారు. గతంతో పోలిస్తే పాకెట్ మనీ ఎక్కువ కావాలంటూ తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తుంటారు. తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. ఇలాంటి ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది. పిల్లల నడవడిక, వారి అలవాట్లు, స్నేహాలు, చదువు మొదలైన వాటిని దగ్గరుండి పర్యవేక్షించే బాధ్యత తల్లిదండ్రులదే. ఎందుకంటే మొదట కళాశాల, తర్వాత ఇంట్లో యువత ఎక్కువ గడిపేది. ప్రస్తుతం తల్లిదండ్రులు ఇద్దరూ జాబ్‌లు చేస్తుండటంతో పిల్లలతో గడిపే సమయం తగ్గిపోతుంది. అందువల్ల పిల్లలపై పర్యవేక్షణ కరువవుతుండటంతో వారు చెడు వ్యసనాల వైపు మొగ్గు చూపుతున్నారు. మత్తు కన్నా కిక్ ఇచ్చేవి..గంజాయి పీల్చి డ్రైవింగ్ చేస్తే, వారికే కాక ఇతరులకూ ప్రమాదం.వారి మానసిక స్థితి క్రమేణా అధ్వానం అవుతుంది. వారు మనుషులు లేని చోట మనుషులను ఊహించుకుంటూ'హెలూసినేషన్స్'అనే విచిత్ర అనుభూతి చెందుతూ ఉంటారు. ఇది తరచూ వస్తూ ఉంటే, వారు క్రమేణా విపరీతంగా భీతిల్లుతూ, ఇతర వ్యక్తులు తమకు హాని తలపెట్టే ఉద్దేశంలో ఉన్నారనిభావిస్తుంటారు. గంజాయి ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు (లంగ్ క్యాన్సర్)కు హేతువు. పైగా ఎక్కువ కాలం గంజాయి వ్యసనం ఉంటే పురుషులలో శుక్రకణాలు తగ్గే అవకాశం ఉండొచ్చు. ఒకవేళ గంజాయి పీల్చే అలవాటు ఉన్న స్త్రీలు గర్భవతులయితే, వారి శిశువులు అవయవ లోపాలతో పుట్టే ప్రమాదం ఉంది. మాదక ద్రవ్యాలలో వచ్చే కిక్ కోసం ఇవి తీసుకుంటున్నామని వాదిస్తుంటారు కొందరు, కానీ వాటికంటే కిక్ నిచ్చే అంశాలు ఎన్నో ఉన్నాయి. ఒక విషయంపై శ్రద్ధ పెట్టి చేసే'ధ్యానం'ఇచ్చే కిక్ ఎన్ని మాదక ద్రవ్యాలు తీసుకున్నా రాదు. అలాగే సాటి మనిషికి ఉపకారంచేసినప్పుడు, ఆకలితో అలమటిస్తున్న పేదవాళ్లకు కడుపునిండా అన్నం పెట్టినప్పుడు వచ్చే కిక్ ఎంతో బాగుంటుంది. చక్కగా చదివి ఒక మంచి పొజిషన్‌లో ఉన్నప్పుడు వచ్చే కిక్ వేరుగా ఉంటుంది. ఇటువంటి విషయాలను ప్రతీ విద్యార్థికి అటు తల్లిదండ్రులు ఇటు ఉపాధ్యాయులు చిన్నతనం నుంచి చెప్పాలని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, ఇంచార్జి డిపిహెచ్ఎన్ మంగమ్మ,నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, ఫార్మసిస్ట్ సోములు, అనిత,స్టాఫ్ నర్స్ సుజాత,స్వర్ణ, ఎన్ ఎం ఎస్ హరిశ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి వరంగల్ ఎంపీ ఆర్థిక చేయూత

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 26, ప్రజా జ్యోతి.**
ఉన్నత విద్యనభ్యసించడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ పేద విద్యార్థినికి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అండగా నిలిచారు. ఆర్థిక సాయం అందజేసి మరో సారి తన మంచి మనసును చాటుకున్నారు. ధర్మసాగర్ మండలం దేవునూరుకు చెందిన పొడిశెట్టి ప్రతాప్ కుమార్తె పల్లవికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. అయితే కాలేజీ ఫీజు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న విషయం తెలుసుకుని వెంటనే స్పందించిన వరంగల్ ఎంపీ సదరు విద్యార్థినిని హనుమకొండ లోని తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకొని కాలేజీ ఫీజు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బాగా చదువుకొని తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, పేదలకు వైద్యం చేయాలని విద్యార్థికి ఎంపీ సూచించారు. విద్యార్థినికి ఆర్థిక సాయం చేసిన ఎంపీకి



కుటుంబ సభ్యులు, నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిబంధనలు పాటించని ఆస్పత్రులు సీజ్ మరియు చట్టరీత్యా చర్యలు

:-డాక్టర్ వెంకటరమణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్

వరంగల్ తూర్పు అక్టోబర్ 26(ప్రజాజ్యోతి






జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ మరియు తన సిబ్బందితో కలిసి శివనగర్ లోని హెల్త్ లైన్ డయాగ్నొస్టిక్ సెంటర్ మరియు ఫోర్ట్ వరంగల్ లో ఆర్ఎంపి క్లినిక్ ను తనిఖీ చేసి సీజ్ చేయడం జరిగినది వీరు అర్హత లేకుండా మరియు రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్నందుకు వీరిపైన చట్టప్రకారం చర్యలు ఉంటాయని తెలిపినారు ప్రైవేట్ హాస్పిటల్స్ ,క్లినిక్కులు, పోలీక్లినిక్కులు, నడిపే వారు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలని కోరారు -జిల్లాలో అన్ని క్లినిక్కులు, పోలీ క్లినిక్కులు, ల్యాబులు హాస్పిటల్స్ ,వెల్నెస్ సెంటర్లు, ఫిజియోథెరఫీ సెంటర్లు, కంటి దావకానలు క్లినిక్కులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, అలాగే ఆయుర్వేద, యునాని, హెూమియో, సిద్ధ, యోగ, నేచురోపతి వంటి అన్ని దావకానలు క్లినిక్కులు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిచో పెనాలిటీ వేసి సీజ్ చేయటము జరుగునని తెలిపినారు అటువంటి క్లినిక్కులు, ఆసుపత్రులపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడును అని తెలిపార్ను జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలోని ప్రత్యేక బృందాలు ప్రతి క్లినిక్, డయాగ్నొస్టిక్ సెంటర్ హాస్పిటల్స్ ఆయుష్ సెంటర్లను కూడా తనిఖీ చేసి నిబంధనల ప్రకారం లేని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడును అని తెలిపారు. ఆర్ఎంపీలు పీఎంపీలు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకుడదని వారి కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలనీ ఇంజెక్షన్లు, సెలైన్ లు పెట్టరాదని అల్లోపతీ వైద్యం చేయరాదని వారి దగ్గర మందుల నిల్వ ఉంచుకోరాదని ఆయన తెలిపారు. -విదేశాలలో వైద్య విద్య అభ్యసించిన డాక్టర్లు తప్పనిసరిగా FMGE టెస్టులో ఉతీర్ణులై, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని తర్వాతనే హాస్పిటల్స్ లో వైద్యము చేయాలని తెలిపారు. -ప్రతి వైద్యుడు తప్పనిసరిగా ప్రిస్క్రిప్షన్ లెజబుల్ గా మాత్రమే వ్రయాలని కోరారు.

-ప్రతి క్లినిక్, పోలీక్లినిక్, నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ ఆయుష్ క్లినికల్, పోలీ క్లినిక్ ఆసుపత్రుల వారు వారి వారి సెంటర్లలో వసూలు చేయి ఫీజుల వివరములు తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీష్ భాషలో రిసెప్షన్ నందు బోర్డులు ఏర్పాటు చేయాలనీ, ఆ ప్రకారమే రోగుల నుండి చార్జీలు వసూలు చేయాలనీ, అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పరిశుభ్రత, సౌకర్యాలు అందించే విషయంలో ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వారి, వారి ఇంస్టిట్యూట్స్లో పని చేసే వైద్యులు వారి రిజిస్ట్రేషన్ నంబర్లు, వారి వారి విద్యార్హతలు కూడా రిసెప్షన్ వద్ద ప్రదర్శించాలని కోరారు.-ప్రతి హాస్పిటల్ , నర్సింగ్ హెూమ్ వారు నిర్ణయించుకున్న రేట్స్ (రాక్ రేట్లను) ప్రతి సంవత్సరం జూన్ నెల మొదటివారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందచేయాలని లేనిచో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.- సి-సెక్షన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉంటుంది అనవసరంగా ఇండికేషన్ లేకుండా సి-సెక్షన్ కాన్పులు చేస్తే అట్టి డాక్టర్లపై చర్యలతో పాటు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కు రాసి సదరు వైద్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎం టి పి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే నిబండలంకు లోబడి ఇద్దరు డాక్టర్ల సమక్షంలో అబార్షన్ చేయాలనీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా అర్హత లేని డాక్టర్లు అబార్షన్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు-వచ్చిన జబ్బుల గురుంచి పేషెంట్లకు తప్పనిసరిగా వారికీ అర్ధమయ్యే భాషలో వివరించాలని, జబ్బుకు అయ్యే ఖర్చులని కూడా ముందుగానే వివరించాలని, రోగుల హక్కులు, బాధ్యతలు ప్రతి ఆసుపత్రిలో తెలిపే విదంగా బోర్డులను ఏర్పాటు చేయాలనీ కోరారు.- మలేరియా డెంగ్యూ టీబీ, ఎయిడ్స్ వంటి వ్యాధులు సోకిన వారి వివరములు ప్రతినెలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు తెలపాలని కోరారు.-జిల్లాలో తనిఖీ బృందాలు నిరంతరం క్లినిక్కులు, ఆస్పత్రులు, తనిఖీ చేస్తుంటాయని, తనిఖీ అధికారులు అడిగిన వెంటనే అన్ని రకాల అనుమతులకు సంబందించిన సర్టిఫికెట్లు, సిబ్బంది వివరములు ధరల పట్టికలు చూపించవలెనని తెలిపినారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ ,డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,ఎస్ ఓ విజయలక్ష్మి, ఎల్ డి కంప్యూటర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిది: కాల సుమేర్ చందు జైన్

డోర్నకల్ అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి )



డోర్నకల్ పట్టణంలోని ఆరు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు టౌన్ అధ్యక్షుడు కాల సుమేర్ చంద్ జైన్ అధ్యక్షతనలో పట్టణ చైర్మన్ వాంకుడు వీరన్న తో కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్నామని అన్నారు. పలు రకాలుగా ఆరోగ్య ఇబ్బందులతో ఆసుపత్రులలో చేరి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బాధితులు ముఖ్యమంత్రి సహాయ నిధిని వినియోగించుకోవాలని సూచించారు. సహాయ సహకారాలు అందించడంలో ఎల్లవేళలా మీకు తోడుంటామని చెప్పారు. రాజకీయ, వర్గ విభేదాలకు తావు లేదని వారు అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకునేందుకు ప్రభుత్వం వెలుసులుబాటు కల్పించిందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తారచంద్,నల్లబోలు శ్రీనివాస్,జర్పుల రాము,నంద,మీరాభాయ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద రక్తదానం చేసిన రాయపర్తి మండల యూత్ నాయకులు



రాయపర్తి మండలం అక్టోబర్ 26 ప్రజా జ్యోతి.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకుంటూవెస్ట్ జోన్ డి.సి.పి రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఏ.సి.పి అంబటి నరసయ్య సూచనల మేరకు వర్ధన్నపేట సబ్ డివిజనల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో పాలకుర్తిలోని శివం గార్డెన్లో రక్తదాన శిబిరంలో రాయపర్తి సబ్ ఇన్స్పెక్టర్ కొంగ శ్రవణ్ కుమార్ పోలీస్ ఉన్నత అధికారులతో పాటు రక్తదానం చేసినా రాయపర్తి మండల నాయకులు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల యూత్ నాయకులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, బక్కతట్ల శివరాజ్ యాదవ్,కప్పల అనిల్ కుమార్,ఎనగందుల సంతోష్, మహమ్మద్ హాఖి%శీ%, వేల్పుల రాంబాబు, మహమ్మద్ బషీర్, బక్క ప్రశాంత్, నాగపురి విజయ్ కుమార్, కొమ్ము ప్రకాష్ మైలరం గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి మండల నాయకులు:- పరుపాటి యాకుబ్ రెడ్డి, పడాల అనిల్, ఈర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## మైత్రి అసోసియేషన్ సేవలు మరింత విస్తరించాలి

-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూరు, అక్టోబర్ 26 ( ప్రజా జ్యోతి )

మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు మరింత విస్తరించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.డివిజన్ కేంద్రంలోని మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైత్రి భవన నిర్మాణానికి టియుఎఫ్ఐడిసి నుండి రూ. 20 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. భవన నిర్మాణానికి ఇంకా కావాల్సిన నిధులు కేటాయిస్తామన్నారు.మైత్రి ఆధ్వర్యంలో చేసిన సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గడల శ్రీనివాస్,వ్యవస్థాపక అధ్యక్షుడు జీనుగ విప్లవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లి కృపాల్,కోశాధికారి వి.సురేష్,గౌరవ సలహాదారులు తీగల కృష్ణారెడ్డి,కుర్ర శ్రీనివాస్,కె. సంపత్ రెడ్డి, వ్యవస్థాపక సభ్యులు సోమ రాజశేఖర్,గజ్జల ఉపేంద్ర చారి, దొంగరి శంకర్, కృపాకర్ రాజు, కేశెట్టి ప్రవీణ్, దేవేందర్, తుమ్మల మల్లేశం, జనార్ధన్, అక్కిర శంకర్, శివకుమార్,యాదవ రెడ్డి, పులిగుజ్జ రవి, కాంగ్రెస్ నాయకులు హమ్యా నాయక్, విజయపాల్ రెడ్డి, వెంకటనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు గొప్పవి

- విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించారు
- సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉండాలి
- ఎల్కతుర్తి సీఐ పులి రమేష్

ఎల్కతుర్తి, అక్టోబర్26(ప్రజా జ్యోతి):

పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో జాగృతి పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో పోలీస్ అమర వీరుల త్యాగాలను స్మరిస్తూ పలు గీతాలు ఆలపించడంతోపాటు గ్రామంలోని యువతకు డ్రగ్స్ మత్తు పదార్థాల ద్వారా జరిగే నష్టాన్ని ప్రజలందరికీ అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా సీఐ పులి రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లోని యువకులు గంజాయి డ్రగ్స్,గుట్కా మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని అన్నారు. చదువు, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు,డయల్100, సీసీటీవీ కెమెరాలు, కొత్త చట్టా లపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమానికి హెడ్ కానిస్టేబుల్ విఠల్ , కానిస్టేబుల్ ఆఫీసర్ బక్కయ్య, కళాబృందం ఇంచార్జ్ నాగమణి , సభ్యులు విలియమ్, వెంకటేశ్వర్లు,రత్నయ్య, శ్రీనివాస్ , నారాయణ,విక్రమ్ రాజు, చిరంజీవి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# 40 ఏళ్లుగా డోర్నకల్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది

-ఇకనైనా మహార్దశ రావాలని ప్రభుత్వ విప్ కు వినతి పత్రం అందజేసిన: పట్టణ ఉపాధ్యక్షుడు

డోర్నకల్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి)...



డోర్నకల్ పట్టణ కేంద్రం గత 40 ఏళ్లుగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎల్లవుల హరికృష్ణ తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలోనే చివరి వరుసలో కురుకుపోయిందని, మరిపెడ అభివృద్ధికి, డోర్నకల్ ఆమడ దూరంలో ఉందని పేరుకు మాత్రం డోర్నకల్ ఇక్కడ ఉందని ఒరిగిపోయింది ఏమీ లేదని ఇకనైనా అభివృద్ధి చేయండి మహాప్రభు అంటూ ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ కి పట్టణ ఉపాధ్యక్షుడు ఎల్లవుల్లా హరికృష్ణ వినతిపత్రం అందజేశారు. డోర్నకల్ పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత మీపై ఉందని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లావుల హరికృష్ణ వ్యాఖ్యానించారు.పట్టణంలో ప్రాథమిక ఆసుపత్రిని 100 పడక ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని,ఇంటర్ డిగ్రీ పాలిటెక్నిక్ కాలేజ్ లను త్వరి త్వరగా తీసుకురావాలని, పట్టణ ప్రధాన రహదారులను విస్తరించాలని, పట్టణంలోని అంతర్గత డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని,నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా వ్యవస్థను డోర్నకల్ పరిసర ప్రాంతంలోనే ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించాలని పట్టణ ఉపాధ్యక్షుడు హరికృష్ణ ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయకుని కోరారు.

# అండర్ 19 బాక్సింగ్ పోటీలలో మొదటి స్థానం సాధించిన చెంగెల్లి లక్ష్మణ్ చారి

- రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

హన్మకొండ, అక్టోబర్26:

68- ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అండర్19 బాక్సింగ్ పోటీలు హనుమకొండ లోని జేఎన్ఎస్ హాల్లో నిర్వహించారు. ఈ బాక్సింగ్ పోటీల్లో హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన చెంగెల్లి లక్ష్మణ్ చారి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించడమే కాకుండా హైదరాబాద్లో నిర్వహించే రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ చారిని పీఈటి శీలం పార్థసారథిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ నరసింహులు, హెచ్ఎం సుమాదేవి, జె ఎన్ ఎస్ కోచ్ సందాల శాంసన్, సంద్ర శేఖర్, వరుణ్, అమృతరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలి

-జిల్లా వ్యవసాయ అధికారి రామారావు

బచ్చన్నపేట అక్టోబర్ 26(ప్రజాజ్యోతి):

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని జనగామ జిల్లా వ్యవసాయ అధికారి రామారావు అన్నారు. శనివారం బచ్చన్నపేట మండలంలోని ఇటిక్యాలపల్లి,రామచంద్రాపూర్, కొన్నే,పడమటి కేశవాపూర్, నాగిరెడ్డిపల్లి,గంగాపూర్, ఆలింపూర్ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలని పరిశీలించి సెంటర్ ఇన్చార్జిలకు కొనుగోలు తొందరగా పూర్తి చేయాలని ఆయన అన్నారు.అలాగే కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని సెంటర్ ఇన్చార్జిలకు సూచించారు తార్పాలిన్లను,ప్యాడి క్లినర్ అందుబాటులో ఉంచాలని అన్నారు. అలాగే మండలంలో రైతులకు అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించాలని సెంటర్ ఇంచార్జులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట ఏఓ విద్యాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దశదిన కర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



కాళేశ్వరం అక్టోబర్26(ప్రజాజ్యోతి)

మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాధురి శ్రీనివాస్ దశదినకర్మలో మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ పాల్గొన్నారు. మృతుని ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు వారి కుటుంబాన్ని ఓదార్చి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలోబి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు. మండల నాయకులు ఆన్నారి ప్రకాష్, మల్లారెడ్డి, గోపి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# లింగంపల్లి గ్రామంలో అంగన్వాడి టీచర్ను ఆయాను నియమించాలి

బచ్చన్నపేట అక్టోబర్ 26(ప్రజాజ్యోతి):

బచ్చన్నపేట మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఉన్నటువంటి మూడు అంగన్వాడి కేంద్రాల్లో ఫస్ట్ కేంద్రంలో టీచర్ లేక మూడవ కేంద్రంలో ఆయా లేక పిల్లలు గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడుతున్నారని సిపిఎం మండల కమిటీ సభ్యులు తాడేం రాములు అన్నారు.శనివారం లింగంపల్లి సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలను స్కూలును సిపిఎం బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా తాడేం రాములు మాట్లాడుతూ. ప్రైవేట్ స్కూల్లో ఉన్నటువంటి ఆట వస్తువులను చూసి ప్రైవేటుకు అలవాటు పడుతున్నటువంటి పిల్లలు ప్రభుత్వ స్కూల్లోకి రావాలంటేనే ఎబెట్టుగా ఉంటుందని ప్రభుత్వ స్కూల్లో కూడా పిల్లలకు ఆట వస్తువుల సౌకర్యం కల్పించాలని అప్పుడే పిల్లలు ప్రభుత్వ స్కూళ్లకు అలవాటు పడతారని అన్నారు. ఈ ఇబ్బందిని గమనించి విద్యాశాఖ అధికారులు అంగన్వాడి టీచర్ను ఆయాను వెంటనే నియమించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తాడూరి వెంకటమ్మ. శాఖా కార్యదర్శి బడంగల్ బలరాములు. సభ్యులు అమ్మరాజు లక్ష్మి. ముచ్చనపల్లి కుమార్. జంగా పోశయ్య. తదితరులు పాల్గొన్నారు



# భవన నిర్మాణ కార్మికులతో న్యాయ విజ్ఞాన సదస్సు

**- ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జడ్జి ఎస్.వి.పి.సూర్య చంద్ర కళ**




ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):

ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ చైల్డ్ లేబర్ కాంపెయిన్ ప్రోగ్రాంలో భాగంగా పాలంపేటలో హరిత హోటల్ నిర్మిస్తున్న (అసంఘటిత కార్మికులు, వలస కార్మికులు)భవన నిర్మాణ కార్మికులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కమ్ చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎస్.వి.పి. సూర్య చంద్రకళ పాల్గొని మాట్లాడారు.జాతీయ,రాష్ట్ర సూచనల మేరకు నవంబర్ 21 నుండి అక్టోబర్ 20 వరకు పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ చైల్డ్ లేబర్ కాంపెయిన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని తెలిపారు.బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, నేటి బాలలే రేపటి పౌరులని,లేబర్ కార్డు ప్రయోజనాలు,ఈ-శ్రమ్ కార్డు ఉపయోగాల గురించి వివరిచారు.జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందరికి న్యాయం అందిచలని ఉద్దేశంతో టోల్ ఫ్రీ నెంబర్ 15100 పోస్టర్ ను ఆవిష్కరించి ఉచిత న్యాయ సలహా కొరకు 15100 ఫోన్ చేయవచ్చని తెలిపారు. అలాగే న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నామని చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగహన కలిగి ఉండాలని అన్నారు.

1) మహిళలు,పిల్లలు

2 ) షెడ్యూల్డ్ కులాలు, తెగకు చేందిన వారు

3) మతిస్థిమితం లేని వారు అవిటి వారు

4) పారిశ్రామిక కార్మికులు, జాతీయ విపత్తు

5) వార్షిక ఆదాయం మూడు లక్షలకు మించని వ్యక్తులు ఉచిత న్యాయం కోసం అర్హులని వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి, జే.సౌఖ్య,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వి. వినోద,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వినయ్ కుమార్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.శ్యామ్ ప్రసాద్,బార్ అసోసియేషన్ జనరల్ సేక్రటరీ కే.సునీల్ కుమార్,సీనియర్ న్యాయ వాది సి.హెచ్. వేణుగోపాల చారి,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ మేకల మహేందర్,డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్,డిసిపిఓ ఓంకార్, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ కు స్థలం ఉందాట! - కానీ అక్కడికి చెత్త బండ్లు వెళ్లడానికి దారి లేదట?

**- నిర్లక్ష్యంకు నిలువుటద్దం - కాలయాపనచేస్తున్న అధికారులు**

**- చెత్త మురిగి చెరువు నీళ్లలో కలుషితం**

**- ప్రస్తుత డంపింగ్ యర్డును మార్చుటకు స్థలం, దారి నాలుగు నెలల క్రితం పరిశీలించారు**

పర్వతగిరి, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి)

పర్వతగిరి మండల కేంద్రం ప్రస్తుతం (డంపింగ్ యార్డు) చెత్తను ను పోలుకమ్మ చెరువు కట్టపై నెక్కొండ పర్వతగిరి ప్రధాన రహదారి పక్కనే చెరువు నీళ్లలో కలిసే విధంగా చెత్తను వదులుతున్నారు. పక్కనే స్మశాన వాటిక దహన సంస్కారాలు నిర్వహించే గ్రామ ప్రజలు కొరివి పెట్టె ముందు అదే నీళ్లలో స్నానం చేసి కొరివి పెట్టి అనారోగ్య బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ చుట్టుపక్కల మొత్తం పంట పొలాలే ఉండటంతో రైతులు ప్రతిరోజు తరచూ ఆధారిగుండానే వెళుతున్నారు. దాదాపు ఎటు 200 మీటర్ల దూరం వరకు దుర్వాసన రావడంతో రైతులు పంట పొలాలకు వెళ్లడానికి జంకుతున్నారు. అటువైపుగా వెళుతున్న సమయంలో వదిలేసిన చెత్తకు నిప్పు పెట్టి ఉంటున్నది ఆ పొగతో రోడ్డు మొత్తం కమ్మి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే అధికారులు చొరవ చూపించి డంపింగ్ యార్డ్ ను వేరొక చోటుకు మార్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని పాదాచారులు, ప్రయాణికులు, వాహనదారులు రైతులు కోరుతున్నారు.

**చెత్త మురిగి చెరువు నీళ్లలో కలుషితం**

ఊరు మొత్తంలో సేకరించిన తడి పొడి చెత్తను పంచాయితీ సిబ్బంది సేకరించి ఊరికి అతి దగ్గరలో ఉన్న పోలుకమ్మ చెరువు కట్ట పై స్మశాన వాటిక పక్కనే ప్రధాన రహదారి కి అనుకోని వదులుతున్నారు. పందులు కుక్కలు కోతులు ఆ చెత్తలో దొర్లడం వల్ల ఇటు రోడ్డు పైకి అటు నీళ్లలోకి వెళుతుంది. నీళ్లు తాకడంతో ఇంకా దుర్వాసన అధికమై దహన సంస్కారాలు చేయడానికి వచ్చిన ప్రజలు అక్కడ కాసేపు నిలువ లేని పరిస్థితి నెలకొంది. కొరివి పెట్టే వ్యక్తులు ఆ నీళ్లలో స్నానాలు చేసి అనారోగ్యం వారిన పడుతున్నారు.



కాలయాపన చేస్తున్న కార్యదర్శి

రేపు మాపాంటు కాలయాపన చేసున్నారు. దంపుచేసిన చెత్త కంపుకొడుతున్న పట్టించుకోకపోవడం గమనార్హం. కార్యదర్శి కాలయపనచేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారంటూ గ్రామ ప్రజలు ప్రయాణికులు రైతులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రస్తుత డంపింగ్ యర్డును మార్చుటకు స్థలం, దారి పరిశీలన జూన్ 25,2024 మంగళవారం రోజున పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ప్రస్తుతం నిర్వహిస్తున్న పోలుకమ్మ చెరువులో డంపింగ్ యార్డ్ ను మార్చుటకు ప్రత్యేక అధికారి మండల ఎంపీడీవో మాలోత్ శంకర్ , మండల పంచాయతీ అధికారి పాక శ్రీనివాస్, పర్వతగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు రిజర్వాయర్ కు దగ్గర్లో పర్వతాల శివాలయం గుట్ట వెనకాల ఉన్న బైరన్ కుంట స్థలాన్ని పరిశీలించారు. చెత్త చెదారంతో వర్షాకాలంలో అక్కడికి వాహనాలు వెళ్ళుటకు దారిని ఏర్పాటు చేయడానికి దాదాపు 8 వందల మీటర్ల పొడవు గల దారిని పరిశీలించి దాదాపు నాలుగు నెలలు గడిచిన ఆ దారి సక్కబడలేదు, డంపింగ్ యార్డు మార్చలేదు, వార్త కథనాలను, ప్రజల దృష్టి మళ్లించడానికే ఆ రోజు స్థలం,దారి పరిశీలించారు అని గ్రామ ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. ఒకటి కాదు రెండు కాదు నాలుగు నెలలుగా కాలయాపన చేస్తున్న గ్రామం పంచాయతీ అధికారులు ఇప్పటికైనా డంపింగ్ యార్డ్ ను ఒకటి రెండు రోజుల్లో చెరువు నుండి మార్చకపోతే గ్రామపంచాయతీ ఎదుట ధర్నాకు దిగవలసిన పరిస్థితులు ఏర్పడతాయి అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# మతిస్థిమితం కోల్పోయిన వృద్ధురాలని చేరదీసిన

**-సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి**





టేకుమట్లఅక్టోబర్26 ప్రజాజ్యోతిన్యూస్

జయశంకర్ భూపాలపల్లిజిల్లా, టేకుమట్లమండలం, గిద్దముత్తారం గ్రామంలోనిబస్సు షెల్టర్ లోగతపది రోజులనుండిఒకవృద్ధ మహిళఉంటుందనిఆ గ్రామానికిచెందినబైరి కుమార్,హరీష్ గౌడ్ అనేఇద్దరుమహిళా హెల్ప్ లైన్181కిఫోన్ చేయడంజరిగిందని.ఈ విషయంతెలిసిన వెంటనేసంఘటనా స్థలానికివేల్లిఎంక్వైరీ చేయగావృద్ధమహిళ మతిస్థిమితం కోల్పోయిఉందని గమనించిన భూపాలపల్లిజిల్లాసఖి సెంటర్ కివృద్ధ మహిళనితీసుకువచ్చి బోజనంపెట్టి,తన ఇంటికిపంపించడం కోసంవివరాలు సేకరిస్తూఎంక్వైరి చేస్తున్నామనిసెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి తెలిపారు.మానవసేవే మాదవసేవగా ముందుకువచ్చివృద్ధ మహీళకుసహాయం చేయడంకోసం మహిళాహెల్ప్‌లైన్‌కికాల్చేసిమాకుసమాచారంఅందించినగిద్దముత్తారంగ్రామానికిచెందినవ్యక్తులుబైరికుమార్,హరీష్ లనుఅభినందిస్తూకృతజ్ఞతలుతెలియజేశారు.జిల్లాలోబాధితమహిళలుతవ ంసమస్యలపరిష్కారానికిసఖిసెంటర్ నుఆశ్రయించాలని, వారురాలేనిపక్షంలో మాసఖినెంబర్ నెంబర్8500009433 కిఫోన్ చేస్తేమాసిబ్బందివచ్చి మీమ్మల్నిసఖిసెంటర్ కి తీసుకువస్తారని,మీ చుట్టుపక్కలఎవరైనా బాధితమహిళలు, వృద్ధులుఉన్నచోవారికి సంబంధించినసమాచారాన్ని181టోల్ ఫ్రీ నెంబర్ కిగాని, లేదా మాసఖిసెంటర్ నెంబర్ 8500009433 కిగాని ఫోన్ చేసిసమాచారం ఇవ్వవలసిందిగాకోరుచున్నామని, సమాచారంఇచ్చినవ్యక్తులపేర్లనురహస్యంగాఉంచుతామనితెలిపారు.ఈ రెస్క్యూ లోమల్టీ పర్పస్ సుమలత, డ్రైవర్ కుమార్ పాల్గొన్నారు. ఇలాగేసమాజంలోని ప్రతిఒక్కరుకూడమన కళ్ళముందుజరిగే సమస్యలకిమన వంతుసహాయం చేయవలసిందిగా ప్రజలనుకోరారు.